మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 13 (ప్రభన్యూస్): మహిళల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ కార్యక్రమం ద్వారా30 వేల రూపాయల తో అందించి పేద ప్రజలకు, మహిళలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నాడు బీజం వేసింది అని, ఇప్పుడు అదే కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్దిదారులకు 1,00116 రూపాయల ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఏ సంక్షేమ పథకాలను ఆపకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తూ పేదల మోములో సంతోషం చూస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, తాహసిల్దార్ ఫున్సీరాం, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, నయాబ్ తహసీల్దార్ దేవేందర్, కౌన్సిలర్లు మోసిన్ , మోయిన్ అలి,రాషెద్ ఖాన్, తిరుమల వెంకటేష్, చిన్న, మునీర్, ఉమర్ , ప్రశాంత్ , అంజద్ , ముస్తాఖ్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, ఫయాజ్, ఆజ్మత్ ఆలి, బండి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

బీఆర్ఎస్ చేస్తే ఒప్పు..ఇతర పార్టీలు చేస్తే తప్పా?

వనపర్తి కలెక్టరేట్, సెప్టెంబర్ 13(ప్రభ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులకు మూల కారకులు ఎవరో బీ.ఆర్.ఎస్ నాయకుల ఆలోచించుకోవాలని వన పర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు మండ్ల దేవన్న నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన విమర్శలపై ఒక ప్రకటన విడుదల చేశారు. బీ.ఆర్.ఎస్ లో అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమకారులకు, పార్టీ నాయకులకు ఇవ్వ కుండా ఇతర పార్టీ నుంచి వచ్చిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ లో గెలిచిన ఎమ్మె ల్యేలను బీ.ఆర్.ఎస్ లో చేర్చుకొని మంత్రి పదవులు కట్టబెట్టిన బి ఆర్ఎస్ నేతలకు ప్రస్తుతం ప్రశ్నించేందుకు నైతికహక్కు లేదని మండ్ల దేవన్న నాయుడు అన్నారు. . తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలను భ్రష్టు పట్టించింది, అహంకారంతో విర్రవీగింది బిఆర్ఎస్ పార్టీ నే అని దేవన్న నాయుడు పేర్కొన్నారు.

మండ్ల దేవన్న నాయుడు

వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

మహబూబ్ నగర్, సెప్టెం బర్ 13(ప్రభ న్యూస్): కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెం టనే వెనక్కి తీసు కోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు మజీదుల ఎదుట శుక్రవారం జుమా నమాజ్ అనంతరం వక్ఫ్ సవరణ బిల్లు వల్ల జరిగే నష్టాన్ని ఇంతియాజ్ ముస్లింలకు వివరించారు. ఈ బిల్లు కు వ్యతిరేకంగా కేంద్రానికి పంపే క్యూఆర్ బార్ కోడ్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ముస్లింలకు ఎంతో ప్రాముఖ్యమైన వక్ఫ్ చట్టంలో సవరణ తీసుకురావడానికి ప్రయత్నిస్తుండడం సరికాదన్నారు. కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ బిల్లును తీసుకొస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లు జేపీసీలో సభ్యురాలిగా ఉన్న ఎంపీ డీకే అరుణ మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ చట్టం వల్ల ముస్లింలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని చెప్పడం సరికాదన్నారు. ఇన్నాళ్లు మైనార్టీల మద్దతుతో రాజకీయంగా ఎదగిన డీకే అరుణ ఇప్పుడు బీజేపీలో చేరి ఎంపీ అయిన తర్వాత ముస్లింల పట్ల వ్యతిరేకంగా వ్యవహరిస్తుండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్యక్రమంలో ముస్లిం సంఘం అధ్యక్షుడు ఎంఎ.అలీం , బీఆర్ఎస్ నాయకులు షకిల్ ఖాన్ , ఇమ్రాన్, అజహర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంతియాజ్ ఇసాక్

తహసీల్దార్‌గా జెకె మోహన్

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్13(ప్రభ న్యూస్): పెద్దకొత్తపల్లి మండల తాసిల్దార్ గా శుక్రవారం జెకె మోహన్ బాధ్యతలు చేపట్టారు. తిమ్మాజిపేట తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై పెద్ద కొత్తపల్లి కి వచ్చి శుక్రవారం తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ1-1-2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. పెండింగ్ లో ఉన్న ధరణి పనులను పరిశీలించి న్యాయబద్ధమైన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తాసిల్దార్ జెకె మోహన్ తెలిపారు.

తహసీల్దార్ జెకె మోహన్

క్షేత్ర స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టాలి

మక్తల్ , సెప్టెంబర్ 13(ప్రభన్యూస్): బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి బూత్ స్థాయి లో క్షేత్ర స్థాయిలో జరగాలని మక్తల్ మాజీ ఎంపిపి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. శుక్రవారం మక్తల్ రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో చిట్యాల గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆన్లైన్ ద్వారా బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో మెజారిటీ స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలిచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించి సభ్యత్వాన్ని పెద్ద ఎత్తున చేయించాలని అన్నారు. ప్రతి ఇంట పార్టీ సభ్యత్వం చేయించి దాన్నున్నాక స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపొంది సర్పంచులుగా ఎంపిటిసిలుగా ఎంపిపి లుగా మున్సిపల్ చైర్మన్గా అధికారం చేపట్టడం లక్ష్యంగా బిజెపి శ్రేణులను తప్పని చేయాలని కొండయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ప్రతాప్ రెడ్డి,మక్తల్ మండల రూరల్ అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్,మండల ప్రధాన కార్యదర్శి వన్నవాడ శ్రీకాంత్,మాజీ ఎంపిపి కో ఆప్షన్ సభ్యులు కతల్ హస్సేన్,నాయకులు కుర్వ హన్మంతు , నారాయణ రెడ్డి,గాసం రంగప్ప,రాములు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న కొండయ్య

గణనాథుని లడ్డు దక్కించుకున్న బ్రదర్స్

పెద్దమందడి, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్); మండల పరిధిలోని అల్వాల గ్రామంలో 5 రోజులు గల్లీ కా గణేష్ పేరు మీద ఇదే సంవత్సరం గణేష్ నీ మొదటిసారి నిలబెట్టడం జరిగిందని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడు గుబ్బిరెడ్డి సాయిరెడ్డి అన్నారు. గణేషన్ కమిటీ సభ్యులు ఐదు రోజులు పూజలు అందుకొని మన అల్వాల చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. . గణేష్ ని లడ్డు వేలంలో పోటా పోటీగా సాగిన వేలంలో మాలపల్లి బ్రదర్స్ మాలపల్లి రవీందర్ రెడ్డి కుమారులైన మాలపల్లి సునీల్ రెడ్డి, మాలపల్లి ప్రవీణ్ రెడ్డి ఐదు రోజులు ఘనంగా పూజలందుకున్న గణనాథునీ లడ్డుని 61,500 రూపాయలకు దక్కించుకున్నారు . అలాగే వినాయకుని యొక్క పంచా మరియు పండుని మోహన్ రెడ్డి కుమారుడు లక్ష్మీకాంత్ రెడ్డి 25,000 రూపాయలకు దక్కించుకోవడం జరిగింది.

గణేష్ లడ్డు దక్కించుకున్న బ్రదర్స్

మూడు ఇసుక టాక్టర్లు పట్టివేత

ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి

పెబ్బేర్ రూరల్, సెప్టెంబర్ 13 (ప్రభన్యూస్): పెబ్బేరు మండల పరిధిలోగల రామాపురం గ్రామానికి చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు ఎస్సై కథనం ప్రకారం రామాపురం శివారు నుండి గురువారం రోజు రాత్రి మూడు ఇసుక ట్రాక్టర్లు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున రామాపురం గ్రామానికి చెందిన పుట్ట నాగరాజు తండ్రి పెద్ద బిసన్న, పుట్ట శివ తండ్రి పరమన్న, మండ్ల చంద్రయ్య తండ్రి మొగులన్నల ముగ్గురి పై కేసు నమోదు చేసి మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు.

సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్): సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు పలు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ మల్లేష్ అన్నారు.శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సైబర్ మోసాల పట్ల ప్రజలు మోసపోకుండా ఉండడం కోసం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు లో హెడ్ కానిస్టేబుల్ మల్లేష్ మాట్లాడారు. మీ సెల్ ఫోన్ లకు ఓటీపీలు వచ్చిన మెసేజ్లు వచ్చిన వాటిని చెప్పమని సైబర్ మోసగాళ్లు ఫోన్ ద్వారా కోరగా వాటిని చెప్ప రాదని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే తక్షణమే పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. మీ ఫోన్ కు వచ్చిన సమాచారాన్ని బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని చెప్పిన కూడా సమాధానం ఇవ్వరాదని బ్యాంకులో మన డాటా తప్పుగా ఉన్నప్పుడు బ్యాంకు అధికారులు ఫోన్ చేసి బ్యాంకుకు రమ్మని పిలుస్తారు తప్ప ఫోన్ లో ఎలాంటి సమాచారాన్ని అడగరని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు కదిరే కళ్యాణ్ కుమార్ అంజి రేణు క గ్రామ ప్రజలు తగిలి బాలస్వామి కాజా బండి బంగా రయ్య బాలరాజు బాలపీరు యాదగిరి దేవేందర్ నిరం జన్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ

పెద్దమందడి; సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్): పెద్దమందడి మండలంలో పామిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన మహాలక్ష్మి స్కీం కింద మహిళలకు సిలిండర్ల సబ్సిడీ ప్రొసీడింగ్స్ పత్రాలను గ్రామపంచాయతీ దగ్గర మహిళలకు గ్రామ నాయకులు పంపిణీ చేశారు గ్రామంలోనే మొదటి విడతలో 254 మంది మహిళలకు సబ్సిడీ సిలిండర్ గ్యాస్ మంజూరైనట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు మధిర శ్రీశైలం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అదేవిధంగా రెండవ విడుతలో మిగతావి వస్తాయి త్వరలో ఇండ్లు లేని వారికి కూడా ఇందిరమ్మఇండ్లు రాబోతున్నాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివశంకర్ మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి చందు భాస్కర్ రెడ్డి నరేష్ శౌకాత్ లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొసిడింగ్ పత్రాలను అందజేస్తున్న దృశ్యం

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే నీర్లుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 25.09.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యాపన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	వెల్లిండపలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942510593	ఋజ్జమ్మ	తండ్రి సి.శ్రీనివాస్	1-27, హనుమాన్‌టెంపుల్, తిరుమలాపూర్, మొగలమడక మండలం దౌల్తాబాద్, మహబూబ్ నగర్, తెలంగాణ -509336	26/02/2024	133368.04
జూబ్లీహిల్స్	103942511471	సత్తవరం సి రెడ్డి	తండ్రి సత్తవరం రాంరెడ్డి	6-90, తూడుకుర్తి, మహబూబ్‌నగర్, తెలంగాణ - 509235	11/05/2024	356161.97
జూబ్లీహిల్స్	103942511499	గోవిందు మోహన్		వల్లభాపూర్, మహబూబ్‌నగర్, తెలంగాణ -509401	15/05/2024	174963.37

వేలం తేది : 25.09.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్